# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 2 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 2, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు : 12 PAGES


## పట్టువదలని విక్రమార్కుడు సండ్ర

'నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి సండ్ర వెంకటవీరయ్య. అభివృద్ధికి సంబంధించి ఏ పని కావాలన్నా పట్టువదలని విక్రమార్కుడిలా నా చుట్టూ తిరిగి పని చేయించుకోవడంలో దిట్ట. 108 వంటి అంబులెన్స్‌లు ఆలస్యంగా వస్తాయేమో కానీ సండ్ర మాత్రం ఒక్క ఫోన్ కాల్‌చేస్తే నియోజకవర్గ ప్రజల వద్దకు పక్షిలా వాలే మనిషి. నాకు ఆప్తులైన ఎమ్మెల్యేల్లో సండ్ర ఒకరు. సండ్ర వచ్చిన తర్వాతే సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోంది. ఇలాంటి ఎమ్మెల్యేను గెలిపించుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉంది. సభకు వచ్చిన ప్రజానీకాన్ని చూస్తుంటే సండ్ర వెంకటవీరయ్య 70వేల ఓట్ల మెజార్టీతో గెలవడం తథ్యం'.

*- సత్తుపల్లి సభలో సీఎం కేసీఆర్*

## హరిప్రియ నా బిడ్డ లాంటిది

'గతంలో ఏమాత్రం అభివృద్ధి చెందని ఇల్లెందు నియోజకవర్గం కోసం ప్రతిసారి నా వద్దకు వచ్చి రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇల్లెందు మున్సిపాలిటీకి రూ.400 కోట్ల నిధులు ఇచ్చాం. పోడు రైతుల ఇబ్బందుల గురించి చెబితే.. 45 వేల ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చాం. ఇల్లెందు ఎమ్మెల్యే విద్యావంతురాలు, చరిత్ర కలిగిన నాయకురాలు. ఆమె తన ఇంటి పనికోసం అడగడం లేదు.. ఇల్లెందు ప్రజల కోసం అడుగుతున్నారు. నా బిడ్డ అడిగిన తర్వాత కాదంటానా.. కొమరారం, బోడు గ్రామాలను మండలాలుగా చేస్తాం. వచ్చే ఎన్నికల్లో ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న హరిప్రియను భారీ మెజార్టీతో గెలిపించాలి'.

*- ఇల్లెందు సభలో సీఎం కేసీఆర్*

# కాంగ్రెస్ పార్టీ గెలిస్తే

# మళ్లీ దళారుల రాజ్యం

- దళితబంధు, రైతుబంధును కాంగ్రెసోళ్లు ఆపేస్తరు..
- కరెంట్ కష్టాలు మళ్లీ మొదలైతయ్..
- గడియారాలు తీసుకుని బతుకులు బలిపెట్టుకోవద్దు
- ధనబలంతోనే కొందరి అహంకారపూరిత చేష్టలు
- యుద్ధప్రాతిపదికన సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయిస్తం
- ప్రజల మనిషి సండ్రను ఎన్నికల్లో గెలిపించుకోవాలి
- సత్తుపల్లి ప్రజాఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్
- సంక్షేమరాజ్య సృష్టికర్త సీఎం కేసీఆర్: ఎమ్మెల్యే సండ్ర

'కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళారుల రాజ్యం మళ్లీ వస్తుంది.. దళితబంధు, రైతుబంధు వంటి పథకాలు ఆగిపోతయ్.. కరెంట్ కష్టాలు మొదలైతయ్.. ధరణి పోర్టల్ ఉండదు.. భూములకు భద్రత ఉండదు.. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు కేవలం డబ్బుందన్న అహంతోనే రాజకీయాలు చేస్తున్నారు.. వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుని అభివృద్ధికి బాటలు వేయాలి.. ప్రజల కోసం నిత్యం పరితపించే వ్యక్తి సండ్ర వెంకటవీరయ్యను ఎన్నికల్లో గెలిపించాలి.. సండ్ర ఎప్పుడు నన్ను కలిసినా నియోజకవర్గ సమస్యలను నా దృష్టికి తీసుకువస్తారు.. పట్టుబట్టి పనులు సాధిస్తారు..' అని బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఖమ్మం జిల్లాలోని కల్లూరు మండల కేంద్రంలో బుధవారం సత్తుపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. త్వరలో సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయిస్తామన్నారు.. ఖమ్మం జిల్లా రైతుల సాగునీటి కష్టాలు తీరుస్తామన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి ఎస్సీ కుటుంబానికి దళితబంధు అందిస్తామన్నారు.

*- ఖమ్మం, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

8వ పేజీలో

## సభల జోరు.. జన హోరు

సత్తుపల్లి, ఇల్లెందులో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్

6




# ఉద్యమాల పురిటిగడ్డ ఇల్లెందు

- నా బిడ్డలాంటి హరిప్రియను గెలిపించండి..
- పది హామీలిచ్చాం.. వంద పనులు చేశాం..
- అసెంబ్లీ గేటును తాకనిచ్చేది వాళ్లు కాదు.. మీరే..
- మాకు బాస్‌లు ఎవరూ లేరు.. మీరే మాకు బాస్‌లు..
- కాంగ్రెస్ స్విచ్ ఢిల్లీలో ఉంటది.. ఇక్కడ ఏ పనీ చేయదు..
- తలకాయ తెగిపడ్డా కరెంటు మోటర్లకు మీటర్లు పెట్టం
- 45 వేల ఎకరాలకు పోడు పట్టాలిచ్చిన చరిత్ర హరిప్రియదిం..
- ఇల్లెందు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

'ఇల్లెందు నియోజకవర్గం ఉద్యమాల పురిటిగడ్డ. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇక్కడ ఏం చేసిందని కొందరు అంటున్నారు.. ఏం చేసిందో మీ అందరికీ తెలుసు. పది హామీలిచ్చి వంద పనులు చేశాం. రైతుబంధు, దళితబంధు, రైతుబీమా, మిషన్ భగీరథ వంటి పథకాలను చెప్పకుండానే చేశాం. కొత్తగా వచ్చిన రాష్ట్రాన్ని దారిలో పెట్టిన పార్టీ బీఆర్‌ఎస్. తెలంగాణ ఏర్పడక ముందు ఎన్నో బాధలు అనుభవించాం. ఇప్పుడు మంచి పాలనలో వాటి నుంచి విముక్తి పొందాం. చీకటి రాత్రులు అనుభవించిన తెలంగాణలో 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే' అని ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెంలో బుధవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు.

*- భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ)*



8వ పేజీలో





కల్లూరులో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు



ఇల్లెందులో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు